# ప్రతీకారం

: రచన :
ఓగేటి శివరామకృష్ణ

షికారునుంచి తిరిగివస్తున్నా. మా యింటిసందు మళుపుకు తిరిగా. ఎవరో అక్కడఉన్న పంపువద్ద ముఖం కడుక్కొంటూ కేకవేస్తున్నారు 'ఏమయ్యో! ఓమారాగండి' అని.

ఆవ్యక్తి నా కపరచితుడే! కేకవేసినప్పుడు, నిలబడకపోతే బాగుండదనే యుద్దేశంతో నిల్చున్నా. ఆయన నా దగ్గరకు వచ్చాడు. నా మొఖంవైపు తీక్షణంగా చూశాడు.

'ఏంనాయనా, మీదీవూరేనా?' అని ప్రశ్నించాడు.

'ఆ...'అన్నా ఎందుకో సంశయిస్తూ.

'మీ ఇల్లెక్కడ?'

'ఈ సందులోనే'

'ఆయన యెందుకో కుదుటపడ్డాడు. నెమ్మదిని మరింత దగ్గరగా వచ్చాడు. ఎందుకో నా కర్థమవలేదు.

'ఏం నాయనా ఈ చుట్టుప్రక్కల యెక్కడో నాదెళ్ల వారిళ్ళు. వారి ఆస్తిపాస్తులూ ఉన్నాయట యెరుగుదువా?'

నేను మొదట్లో 'నాదెళ్లవారిసంగతి ఎత్తేసరికి ఆశ్చర్యపోయా. కాసేపు ఆలోచించి, తమాషాగా నాటకమాడాలనే యుద్దేశంతో 'ఓ యెరక్కేం. ఎరుగుదును' అని చెప్పా.

'ఆ...నాయనా...బంగారుతండ్రివి. సమయానికి కన్పించావ్. ప్రొద్దుటబట్టి తెగవెతుకుతున్నా.'

పొద్దుట నుంచి వెతుకుతున్నాట్ట. ఎవరికోసం? ఎందుకు...ఇదంతా చిత్రంగా ఉంది. నాకు యింటికి వెళ్లిపోవాలనే ఆదుర్దాగూడా హెచ్చయిపోయింది. 'ఎందుకయ్యో తొందరగా చెప్పుదూ' అని కొంచెం గట్టిగా అన్నా.

'ఆ నాదెళ్ళవారి స్థితిగతు లేలాంటివి? ఎందరు పిల్లలున్నారు? ఏమిటి?'

'నాకేదో చూచాయగా తెల్సునండి. వారి ఆస్తిపాస్తుల విషయం నాకు సరిగ్గా తెలియదు.'

'ఆ ఏమో తెలుసుననుకొన్నా. అంతా నాటకం. ఆస్తి లేనిది ఉన్నట్లుగా నాటకమాడుతున్నారు.' ఇంతకీ వారింట్లో పెండ్లిచేయవల్సిన పిల్లవాడున్న మాటయినా నిజమేనా?

'ఆ...' అని నాలిక కర్చుకొని 'ఉన్నట్లున్నారు. నాకు సరిగా తెలియదు' అన్నా.

'ఆ కుఱ్ఱవా డేలాంటివాడో నీకేమయినా తెల్సునా?'

నాకేం తెలియవండి' అన్నా భయంతో,

'అట్లాగయితే యేమో తెల్సునని చెప్పావ్. నిజానికి నీకేం తెల్సు. నేను 4 దినాలనుంచి పాటుబడుతూంటే... ఈ దినానికి కొంచెం ఆచోకీ దొరికింది. అదెంతవరకూ నిజమో తెలుసుకొందామని నిన్ను అడుగుతోంటే...నువ్వు చెప్పేదిఅంతా వింటే నీ కసలు వాళ్ళనుగురించి తెలియనట్లుగా తోస్తోంది.'

'అల్లాగా! ఏమని చెప్పారో చెప్పండి. మీబోటి పెద్ద మనుష్యులు యెవరయినా అడిగితే సమయానుకూలంగా చెబుతూ యుండవచ్చు.'

'...ఆ...మంచివాడవ్ నాయనా. అందుకనే నిన్ను పిల్చింది. వాళ్ళను నేవెళ్ళి కనుక్కొన్నా అన్నివిషయాలు. ఇవతలకుకూడవచ్చి' అదెంతవరకు యదార్థమో తెలుసుకొందామనే ఉద్దేశంతో నల్గురు ఇరుగుపొరుగువాళ్లనుప్రశ్నిస్తే తేలింది. వారు చెప్పినదానికీ, వీరు చెప్పినదానికీ సంబంధం లేకపోవటం. నిజానికి ఇరుగు పొరుగువారి మాటలు నిజమవుతాయా ఇంట్లో నలుగురూ కలసి ఒకే కంఠంతో అన్న మాటలు నిజమౌతాయా? ఎప్పటికయినా నాలుగుమాటల్లో ఒకమాటయినా యిరుగు పొరుగువారిదే సత్యమవుతుంది. ఇంట్లో వారు చెప్పేది అసలు సందర్భం లేకుండానే యుంటుంది.'

'అంత గొడవ యెందుకు కానీ, తొందరగా యేమని చెప్పారో చెప్పండి నా కవతల పనుంది'

'అవును నాయనా నిన్ను విసిగించటం నాకు భావ్యం కాదు. తొందరగా రెండు ముక్కల్లో చెప్పేస్తా' అని ముఖం వక మారు తుడుచుకొని, నా వయిపుకు తిరిగి, యింకా దగ్గరగావచ్చి ఆయన యీలా చెప్ప ప్రారంభించాడు!

'మాయింట్లో పెళ్లిచేయవలసిన వక అమ్మాయి ఉండటంవల్ల ఏమో సంబంధం మంచిదేమో మా అమ్మాయికి స్థిరపర్చుదామనే యుద్దేశంతో బయలుదేరా. పెళ్లికొడుకు యేలాగుంటే యేం నాయనా? కాకిపిల్ల, కాకికి ముద్దుకాదూ? తమ పిల్లవాడు నల్లవాడయితేమాత్రం అతడి గుణం మంచిదయితే చాలదూ. చిట్టచివరకు, ప్రథమంలోనే ఆ పెళ్లికొడుకు ఆకారం చూపడానికే ఆ తల్లి దండ్రులిద్దరూ భయపడ్డారు. నిజానికి నువ్వు కారునలుపయిన వాడివే అయితేం. నీగుణము లేలాంటివి—అలాగుండాలి! గుణాలు తెలుసుకొనడానికి ఎన్నో సంవత్సరాల సహవాసం

అక్కర్లేదు. ఒక నిముసంలో తెల్సుకోవచ్చు. నాలుగు దినాల క్రితం సరిగా అయిదు గంటల సమయానికెళ్లా. ఇంట్లోవాళ్లు వెళ్ళడంతోటే మర్యాదచెయ్యలేదు సరిగదా వీధిలోంచే మా అబ్బాయి యింట్లో లేడు షికారుకెళ్ళాడు' అని చెప్పారు అసలు ఆతల్లిదండ్రులే. ఆలాంటివాళ్ళు వారిద్దరూ చెరో కుర్చీలోనూ కూర్చుని, నే లోనికొచ్చినా ఆహ్వానించి యింకొక కుర్చీలో కూర్చొనమనలేదు సరిగదా, చివరకు ఆ భార్యయినా కదల్లేదు. ఏలాగో మంచికోసం వెళ్ళినవాడిని కనుక, యేమో ప్రశ్నలు వయిచా ఇచ్చారు జవాబులు పెటుకుగా. పెళ్ళిచేయవల్సినవారు వియ్యమొంద బోయే నాతో మాట్లాడటం అల్లాగే?'

తరువాత యివతలకు వచ్చి చుట్టుప్రక్కలవాళ్ల నడిగితే 'అ...అమ్మ...అ...కాకిపిల్లను యింట్లోనేపెట్టి ఎక్కడికో వెళ్ళాడని ఊరికే అంపయ్యా పిచ్చిబ్రాహ్మడా'అన్నారు. అది నిజమే అయిఉంటుంది.

'సరి వారిచ్చిన జవాబులు చాలా పెటుకుగా యున్నాయని యిందాకా నే చెప్పాగా. ఏవేవో గొప్ప ఆస్తులున్నట్లుగా కబుర్లు చెప్పారు. 'స్వర్ణపురం మహారాజా మాతోడల్లుడనీ, వంకాయలపాడు జమీందారీ, తమ తాతలదని' ఇప్పటి హైకోర్టుజడ్జి స్వయానా మాతమ్ముడనీ'—అకబుర్లు.

ఇందరు మహారాజాలు చేతులోవుంటే యెంతో ఆస్తి ఉందనుకొన్నా. ఇవతలకువచ్చిచూస్తే అంతా హుళక్కి అని వీళ్ళు చెప్పారు.

పోనీ ఆస్తిపాస్తులెందుకూ. కుఱ్ఱవాడు మంచివాడయి చదువు చదువుకొనేవాడయితే చిట్టచివరకు తనపొట్ట తాను పోషించుకొనకల్గుతాడే చాలు అని ఆలోచించా. కాని ఆ సన్యాసిగూడా మూడుసంవత్సరాలనుంచి స్కూలుఫైనలు డింకీ కొడుతున్నాడుట!

'అన్నివిధాలా స్థితిగతు లింత అధ్వాన్నంగాఉన్నాయ్. ఇవతలవాళ్ళు చెప్పటం కట్నం యెంతయిచ్చినా నష్టమేనని అయిదువేలపై నీయమంటున్నారట. పోనీ అంతకట్నమూ యివ్వడానికి సిద్ధంగాఉన్నా—కుఱ్ఱవాడ్ని చూపించకపోయినా, ఆస్తిపాస్తులు లేకపోయినా అసలు కుఱ్ఱవాడ్నే చూపించనప్పుడు కుఱ్ఱవా డేలాంటివాడో తెలియనప్పుడు అసలబ్బాయి ఆ కుటుంబ సాంప్రదాయం మంచిదికాదని చాలామంది చెప్పారు. వారి చుట్టాలనెవర్నో ఉరితీశారుట. ఇద్దరు కొడుకులూ ఈ గ్రామంలో రౌడీలకు నాయకులట. ఇప్పుడు నే చూసిన కుఱ్రాడు గుణాలకు తగినట్లుగా రోజుకు మూడుమార్లు కాఫీ త్రాగుతాడట. వారానికి మూడుమార్లైనా సినిమాలు తప్పవట. ఇదంతా అతని ప్రాణస్నేహితులవల్ల తెలిసిందేలే. వీలయితె చేతులో ఉంటేనూ, డబ్బుతో పేకాడు తాడట......'

నేనా పైఆయన వాగ్ధోరణి వినలేకపోయా. గంగాప్రవాహంమల్లే ఆయన ఎడతెరపిలేకుండా తెగమాట్లాడుతున్నాడు.

నా కండ్లనుండీ నీళ్ళు కారుతున్నాయ్. ఆశ్చర్యం పొందవలసి వస్తోంది. ఏలాగో తప్పించుకొని యింటిముఖం పట్టా. ఆయన వెఱ్ఱిముఖంతో నావైపుచూచి నావైపు చురచురచూస్తూ వెళ్ళిపోయాడు. అంతగొడవెందుకంటారా? ఆయన వెతుకుతున్న పెళ్ళికొడుకును నేనే.


ఇంటిదగ్గర పూవాళ్ళు చెప్పినసంగతినిబట్టి యీలా తెలుసుకొన్నా. నాలుగు దినాలక్రితం ఆయన మాయింటికి వచ్చాట్ట. నిక్కచ్చిగా మీ అబ్బాయిని వకమారు చూపించమన్నాట్ట. ఎందుకో...యేమిటో...అర్థంగాక మా వాళ్ళు వ్యంగ్యంగా కబుర్లుచెప్పారట ఉన్నవీ లేనివీ కలిపి.

అంతా విని, తనను యేడిపిస్తున్నట్లుగా అర్థం చేసుకొని వీని కుమారుడికి పెళ్లి జరగకుండా నే చెయ్యకపోతే చూడండి' అంటూ వెళ్లిపోయాట్ట. అప్పటినుంచీ కనపడ్డ ప్రతీవారితోటీ లేనికబుర్లు ఉన్నకబుర్లు చెప్పి నామీద ప్రతీకారం చూపడానికి హంగామా చేస్తున్నాట్ట.


జీవా

[స్టమక్ పవుడర్ ఆపరేషన్ అవసరంలేకుండా చికిత్స]

సకలవిధములగు కడుపునొప్పులున్న Appendicitis అను కడుపునందు ఏర్పడు వ్యాధినిన్ని కడుపునందు గలుగు



రణములు, గడ్డలు మొదలగు వాటిని కడుపును ఆపరేషను చేయకనే ఈఔషధము పూర్తి రవాదముతో గుణపరుచును. ఈఔషధమును మలయాళ అష్టాంగ హృదయము ననుసరించి మిక్కిలి ప్రయాసపడి తయారు చేయబడినది. ఈ ఔషధము ఆల్సర్, మలబంధం, పుల్లతేనుపు, పేగుల ద్వారాకలుగు అనేకవ్యాధులు, గుల్మం, భోజనమునకు మునుపో లేక తరువాతనో గలుగు కడుపునొప్పి మొదలగు అనేక సంకటములను ఖండితముగా గుణపరుచును. దీనివిషయమై విశేషముగా చెప్పనేల ఒకతూరి తెప్పించి భుజించిన యదార్థము తెలియును. సుఖపడవచ్చును.

30 దినముల 60 పూటలమందు క్రియం 2—8—0

ధనలక్ష్మి అండు కంపెని,

నెం. 6, లాయర్ చిన్నతంబి మొదలి వీధి, మద్రాసు.